## ఎర్రబాడు చెరువుకు వెంటనే హంద్రీనీవా నీటిని విడుదల చేయండి-ఎమ్మెల్యే బీవీ

**గోనెగండ్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**
ఎర్రబాడు చెరువులకు హంద్రీనీవా నుంచి నీటిని వెంటనే విడుదల చేసి చెరువులను నీటితో నింపాలని ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి హంద్రీ నీవా ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఎర్రబాడు గ్రామంలో ఓ ప్రవేట్ కార్యక్రమానికి హాజరయ్యారు. అనంతరం హంద్రీనీవా డీఈఈ వరప్రసాద్, లక్ష్మినాయక్, ఏఈ నజీర్, అగ్రామ టీడీపీ నాయకులు, రైతులతో సమావేశం అయ్యారు. ఎర్రబాడు చెరువు పరస్థితిని హంద్రీనీవా కాలువల పరస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి మాట్లాడుతూ గ్రామంలో కొందరు చెరువులకు నీటి విడుదల చేస్తామంటు రైతుల దగ్గర సోమ్మును వసూళ్లు చేయడం తప్పుపట్టారు. కూటమీ ప్రభుత్వం ప్రజల, రైతుల సంక్షేమ ప్రభుత్వం అని నీతి నిజాయితితో పనిచేస్తుందని ఆయన



అన్నారు. ఎర్రబాడు చెరువుకు నీరు విడుదల అయితే ఎర్రబాడుతో పాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాలకు సాగు నీటితో పాటు తాగునీరు, వేసవిలో భూగర్భ జలాలు అడుగంటి పోకుండా ఉంటాయని అందుచేత నీటిని హంద్రీనీవా నుంచి విడుదల చేయిస్తున్నామన్నారు. అయితే హంద్రీనీవా నుంచి ఎర్రబాడు చెరువుకు వచ్చే హంద్రీనీవా కాలువలు దెబ్బ తిన్నాయని వాటిని మర్మత్తు చేయించాలని రైతులు కోరడంతో వెంటనే దెబ్బతిన్న కాలువలకు సంబంధించి ఎస్టిమెట్ వేసి రెండు మూడు రోజులలో ఇవ్వాలని డీఈఈ, ఏఈలకు ఆదేశించారు. ఈవిషయం సీఎం చంద్రబాబు తో మాట్లాడి నిధులు విడుదల చేయించి జూన్, జూలై నెలలలోపు పనులు పూర్తి చేయించే విధంగా చర్యలు తీసుకుంటామని బీవీ తెలిపారు. అనంతరం ఇరిగేషన్ అధికారులు దెబ్బతిన్న హంద్రీనీవా కాలువలు దగ్గర కువెళ్లి పరిశీలించారు. హంద్రీనీవా నీరు విడుదల అవుతుండటంతో గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాజీ సర్పంచ్ ఎర్రబాడు శ్రీనివాసులు, మౌలా, షెక్షావలి, ఏసు, ముళ్ల హుస్సేన్, కుమార్, పాల్గొన్నారు.


# కర్నూలు | నంద్యాల వార్త

8 ఫిబ్రవరి , 2025 | శనివారం | పేజీలు 4


## కళ్లుండి చూడలేని కబోది జగన్

**– టిడిపి జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి**

**కర్నూలు హాస్పిటల్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను వైసీపీ అధ్యక్షుడు వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి కళ్లకు కనిపించడం లేదని, కళ్లుండి కబోదిలా జగన్ మాట్లాడుతున్నారని తెలుగుదేశం పార్టీ జిల్లా అధ్యక్షులు పి తిక్కారెడ్డి వెల్లడించారు. జగన్ చంద్రబాబు గురించి చేసిన వ్యాఖ్యాలను తీ వ్రంగా ఖండించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తరువాత ఇచ్చిన హామిలలో ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నారని ఇందులో ల్యాండ్ టైటిలింగ్‌యాక్ట రద్దు, డిఎస్సీ నోటిఫికేషన్, సామాజిక పెన్షన్ల పెంపు, ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణి, ఉచిత ఇసుక పాలసీ అమలుకు నోచుకున్నాయన్నారు. జగన్ చేసిన అప్పులు సరిచేసుకోవడానికి ఆరు నెలల కాలం పట్టిందని అమరావతి నిర్మాణం కోసం, పోలవరం ప్రాజెక్ట పనుల వేగవంతం, రైల్వేజోన్, విశాఖ ఉక్కు వంటి వాటిని కూటమి ప్రభుత్వం వల్లనే పనులు వేగవంతానికి నోచుకుంటున్నాయన్నారు. అసెంబ్లీకి రాను చానల్స్ ద్వారా, పత్రికల ద్వారా మాట్లాడుతాను అనే వ్యక్తి ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి కూడ త్యజించాలన్నారు. 1.0లో ముఖ్యమంత్రిగా జగన్ అరాచకాలు, హత్యరాజకీయాలు, కక్షపూరిత రాజకీయాలు, గంజాయి, మైనింగ్, మద్యం వంటి మాఫియాలు వంటివి ఒరగబెట్టారని మళ్లీ ఇప్పుడు కొత్త డ్రామా మొదలుపెట్టి తాను 2.0 అధికారంలోకి వస్తాం 30 ఏళ్లు అధికారంలో ఉంటాం అంటూ ఉత్తర ప్రగల్బాలు పలికి తన క్యాడర్ జారిపోకుండా ఉండేలా వాగుతున్నారని ఏద్దేవా చేశారు. వైసీపీ వారికి ఒక్కటే విజ్ఞప్తి చేస్తున్నా వీలైనంత త్వరలో జగన్ బారి నుండి బయటపడాలని లేనిపక్షంలో వారి పిచ్చిచేష్టలతో ఏమైనా చేస్తారని సొంత బాబాయి హత్య, తల్లిని చెల్లిని దూరం పెట్టిన వాడు మిమ్ములను చేరదీసి అదరిస్తాడనుకోవడం అవివేకమన్నారు.



# పైసలు ఇచ్చాం.. ఇసుక తోడేస్తాం..!

- కాసులకు కక్కుర్తిపడిన ఓ అధికారి
- సారు వస్తున్నారు.. నదిలో ఉండకండి...
- కిందిస్థాయి అధికారులతో ఇసుక దళారులకు హెచ్చరిక



**గత ప్రభుత్వం.. అవినీతి ప్రభుత్వమని.. మేం అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన ప్రజల వద్దకు తీసుకువస్తామని ఎన్నికల ప్రచారంలో పలుచోట్ల కూటమి ప్రభుత్వం గొప్ప గొప్ప వ్యాఖ్యాలు ప్రజలకు అప్పట్లో వినిపించబోయారు. చెప్పిన మాట ప్రకారమే ప్రభుత్వం అధికారంలోకి రాగానే అవినీతి రహిత పాలన చేయాలని ప్రభుత్వం నిర్ణయించుకుంది. ఇందుకు పలుశాఖల ఉన్నతాధికారు లకు ప్రజల్లోకి నిస్వార్థమైన పాలనను తీసుకుపోవాలని అదేశించింది. ప్రభుత్వం లక్ష్యంగా జిల్లాస్థాయి అధికారుల పాలనకు కట్టుబడి విధులు నిర్వహిస్తున్నప్పటికి మండల స్థాయి అధికారులు మాత్రం తమదైన శైలీలో విధులు నిర్వహిస్తున్నారు.**

**నందవరం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తః**
మండలంలోని నాగలదిన్నె గ్రామం తుంగభద్ర నదిలో ఇసుకదోపీడి దారులు ఇష్టానుసారంగా సుమారు రోజుకు 20 నుండి 30 ట్రాక్టర్ల ద్వారా ఒక్కొక్క ట్రాక్టర్‌కు రూ.5 వేల చొప్పున పట్టణాల్లో అమ్మి జేబులు నింపుకుంటున్నారు. సామాన్య ప్రజలు ఇసుక దళారులను అడిగితే రెవిన్యూ అధికారులకు పైసలు ఇచ్చాం ఇసుకతోడేసు కుంటాం అని సమాధానం ఇచ్చారు. ఇసుక దోపీడి గురించి పత్రికల్లో వచ్చిన కథనాల మేరకు జిల్లా ఉన్నతాధికారులు మండలస్థాయి అధికారులకు ఇసుక దందా గురించి తెలియజేస్తు తక్షణమే అక్కడి వెళ్లి చర్యలు తీసుకుంటామని పైస్థాయి అధికారులకు చెబుతున్నారు. మండల రెవిన్యూ అధికారులు మాత్రం ఇసుక దళారులు ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి ముందస్తు ప్రణాళికతో తమదగ్గర ఉన్నటువంటి రెవిన్యూ విఏఓలతో, అటెండర్‌లతో సారు వస్తున్నారు. నదిలో ఇసుక ట్రాక్టర్ ఉండనివ్వకండని ముందస్తుగా సమాచారం ఇచ్చి అక్కడికి వెళ్తారు. ఆ అధికారి అనుకున్న ప్రకారం నదిలో ఒక్క ట్రాక్టర్ కూడ ఉండదు. జిల్లా అధికారులకు తుంగభద్ర నదిలో తనిఖీలు చేసిన ఫోటోలను తీసి ఇక్కడ ట్రాక్టర్లు లేవని సమాచారం పంపిస్తారు. జిల్లా కలెక్టర్ ఫోటో చిత్రాలను చూసి ఇది నిజమే అని నమ్మి మోసపోతున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు ఇసుక దందాపై కఠిన చర్యలు తీసుకొని వారిపై కేసులు నమోదు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

మైనింగ్‌శాఖ జిల్లా అధికారి రవిచంద్ర వివరణ: ఇసుక దందాపై కర్నూలు జిల్లా మైనింగ్‌శాఖ జిల్లా అధికారి రవిచంద్రను వివరణ కోరగా రాత్రి వేళల్లో పటిష్టమైన చర్యలు చేపట్టామని మరియు అకస్మిక తనిఖీలు మాఫోర్సు ద్వారా చేస్తుండగా ఒక ట్రాక్టర్ ఇసుక రవాణా చేస్తుంటే నాగలదిన్నె నందవరం మధ్యలో పట్టుబడింది. దొరికిన ఇసుక ట్రాక్టర్‌లను సీజ్‌చేసి కేసు నమోదు చేయడమే కాకుండా ట్రాక్టర్‌లను ఎట్టి పరిస్థితుల్లో రిలీజ్ చేయడం జరగదన్నారు.

తహశీల్దార్ కే శ్రీనివాసులు వివరణః నదిలో ఇసుక దోపీడి ఇసుక తరలింపు తహశీల్దార్‌కు పైసలు ఇచ్చామని దళారులు ఉదయం 9 గంటలకు తెలిపిన సమాచారాన్ని వార్త ప్రతినిధి వెంటనే చరవాణి దా ్వరా నందవరం మండల తహశీల్దార్ కే శ్రీనివాసులును వివరణ కోరగా ఇసుక దళారులకు ఎటువంటి పర్మిషన్ ఇవ్వలేదు, వారి నుండి ఒక్కపైసా కూడ నేను తీసుకోలేదని దొంగలు దొరికే సరికి ఎలా తప్పించుకోవాలో తెలియక ఇలాంటి అపోహాలు మాపై మోపుతారన్నారు. మీరు తెలిపిన సమాచారం మేరకు తుంగభద్ర నదికి చేరుకొని అక్రమ ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకొని కేసునమోదు చేయడం జరిగిందని వారు తెలిపారు.

## హైకోర్టు బెంచి.. ఏర్పాటుపై సమీక్ష..!

**నంద్యాల, పిబ్రవరి 7, ప్రభాతవార్తప్రతినిధి:**
కర్నూలులో హైకోర్టు బెంచి ఏర్పాటు, రాజధానిలో నల్సార్ విశ్వవిద్యాలయం, ఇంటర్నేషనల్ లా స్కూల్ ఏర్పాటుకు సంబంధించి అవసరమైన స్థల సేకరణ, నిధుల కేటాయింపులు తదితర అంశాలపై రాష్ట్ర న్యాయశాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. గురువారం తన పేషీ కార్యాలయంలో న్యాయశాఖ కార్యదర్శి ప్రతిభా దేవి, తదితరులతో న్యాయ శాఖకు సంబంధించి పాలనాపరమైన పలు అంశాలపై మంత్రి సమీక్ష చేశారు. హైకోర్టు బెంచి, నల్సార్, ఇంటర్నేషనల్ లా స్కూల్ కు సంబంధించి అన్ని చర్యలు వేగవంతం చేయాలని, అవసరమైతే సమావేశాలు, క్షేత్రస్థాయి పర్యటనలు చేయాలని న్యాయశాఖ అధికారులను ఆదేశించారు. రాష్ట్రంలో కొత్త కోర్టుల ఏర్పాటు, కొత్త భవనాల, క్వార్టర్స్ నిర్మాణానికి, వసతుల కల్పన కు అవసరమైన బడ్జెట్ అంచనాలను 20252026 బడ్జెట్ లో కేటాయింపుల కోసం నివేదిక తయారు చేయాలని ఆదేశించారు. న్యాయ సలహా కోసం వచ్చే ఫైళ్లకు సంబంధించి వీలైనంత త్వరగా సలహా ఇవ్వాలని మంత్రి సూచించారు. న్యాయశాఖకు సంబంధించి మౌలిక వసతుల కల్పనకు కేంద్ర ప్రభుత్వ పథకాల నుండి అవసరమైతే ఢిల్లీకి వెళ్లి నిధులు రాబట్టేందుకు సిద్ధం కావాలని ఆదేశించారు. ఫాస్ట్ ట్రాక్ కోర్టులు, స్పెషల్ కోర్టులు, జూనియర్ న్యాయవాదులకు శిక్షణ తో పాటు పలు అంశాలపై మంత్రి ఫరూక్ సమీక్ష చేశారు.





## కమనీయం శ్రీ సిద్దేశ్వర స్వామి మహా రథోత్సవం..!

**: కోరిన వారికి కొంగు బంగారం**

**హాళగుంద, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని ప్రజలకు భక్తులకు ఎంతో భక్తిశ్రద్దలతో కోరిన వారికి కొంగు బంగారంగా నిలిచిన శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంత్రం నిర్వహించిన శ్రీ సిద్ధేశ్వర స్వామి రథోత్సవ కార్యక్రమం ఆలయ వంశపారంపర్య ధర్మకర్త రాజా పంపన్న గౌడ్ , శివన్న గౌడు, సిద్దార్థ గౌడు, హరీష్ గౌడ్ మరియు భక్తుల నడుమ శుక్రవారం వైభవంగా కమనీయం రమనీయంగా జరిగింది. ముందుగా ఆలయంలో వెలసిన శ్రీ సిద్ధేశ్వర స్వయంభు విగ్రహానికి ఆలయ పూజారి ఎంతో భక్తి శ్రద్ధలతో పూజలను నిర్వహించి, సాయంత్రం శ్రీ సిద్ధేశ్వర స్వామి విగ్రహ మూర్తిని పల్లకిలో ఉంచి ఎదురు బసవన్న గుడి వద్ద పూజ చేసి తిరిగి రథోత్స వం కోసం వీక్షించేందుకు వచ్చిన భక్తులకు తెలిసేలా పెద్ద అవుటు బాణాసంచాను కాల్చి రథోత్సవంపై స్వయంభు విగ్రహాన్ని ప్రతిష్టించి శ్రీ సిద్ధేశ్వర హర హర శంభో శంకర అంటూ రథాన్ని భక్తులు చిన్నారులు యువకులు ఎంతో భక్తి శ్రద్ధలతో లాగి ఉత్సవాన్ని అరంభించారు. రథోత్సవం ఎదురు బసవన్న గుడి వరకు వెళ్లి తిరిగి యధా స్థానానికి చేర్చి చప్పట్లతో రథ సంస్కారాన్ని విరమించారు రథోత్సవ కార్యక్రమాన్ని వీక్షించటం కోసం ప్రముఖులంతా వచ్చి స్వామివారి దర్శించుకుని తమ మొక్కుబొడులను చెల్లించుకున్నారు రథోత్సవ కార్యక్రమంలో పాల్గొని ఆకర్షణగా నిలిచారు. రథోత్సవ వేడుకలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ఆలూరు సిఐ వెంకటచలపతి, హుల గుంద ఎస్సై బాల నరసింహులు తోపాటు చిప్పిగిరి ఆస్పరి హాలహర్వి ఆలూరు ఎస్సై ట్రైనింగ్ ఎస్సై మెహబూబ్ భాష తోపాటు 40 మంది సిబ్బంది పోలీసులు గట్టి బందోబస్తును నిర్వహించారు. అలాగే వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు దుమ్ము దూళి లైట్లు సమస్యలు తలెత్తకుండా మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ తనయుడు పంపావతి మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్ గౌడ్ నీళ్ల ట్యాంకర్లతో రోడ్డుపై చెల్లించి దుమ్ము ధూళి లేకుండా పారిశుద్ధ పనులు చేపట్టారు ఈ కార్యక్రమంలో భక్తులు, చిన్నారులు, తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## 10 న గిరిజనుల ప్రజా పిర్యాదుల స్వీకరణ

**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి07, ప్రబాతవార్త :**
సమీకృత గిరిజనాబివృద్ధి సంస్థ శ్రీశైలం చెంచు ఐటిడిఏ కార్యలయంలో 10 వ తేది సోమవారంనాడు ఉదయం 11 గంటల నుండి 12.30 గంటల వరకు నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా చెంచు గిరిజనుల నుండి ప్రజా పిర్యాదులను స్వీకరించడం జరుగుతుందని శ్రీశైలం ఐటిడిఏ ప్రాజెక్టు ఆధికారి కె.వెంకట శివప్రసాద్ శుక్రవారంనాడు తెలిపారు. కాగా ఐటిడిఏ పరిదిలోని నంద్యాల జిల్లాలోని చెంచు గిరిజనులందరు ప్రజా పిరా ్యదుల అవకాశంను సద్వినియేగం చెసుకోవాల్సిందిగా కొరారు.

## మైనారిటీ సంక్షేమానికి కేంద్ర నిధులు రాబట్టుకోవాలి

**నంద్యాల, పిబ్రవరి 7, ప్రభాతవార్తప్రతినిధి:**
రాష్ట్రంలో మైనార్టీల సంక్షేమానికి ఉద్దేశించిన ప్రణాళికల అమలుకు కేంద్ర ప్రభుత్వ పథకాల నిధులను రాబట్టుకునేందుకు ఢిల్లీకి వెళ్లి సాధించాలని మైనార్టీ సంక్షేమ శాఖ అధికారులను రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆదేశించారు. గురువారం అమరావతి సచివాలయంలోని తన పేషీ లో మైనార్టీ సంక్షేమ శాఖ కార్యదర్శి హర్షవర్ధన్, కమిషనర్ శ్రీధర్, తదితర అధికారులతో మంత్రి సమీక్ష చేశారు. 20242025 బడ్జెట్లో కేటాయించబడిన నిధులను విడుదల చేయించుకోవడంతో పాటు, 20252026 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి త్వరలో బడ్జెట్ ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో మైనార్టీ శాఖకు కావాల్సిన ఆర్థిక బడ్జెట్ సంబంధ విషయాలను క్రోడీకరించి పూర్తి నివేదిక రూపకల్పన చేయాలని ఆదేశించారు. సీసీటీవీలు, డ్రోన్లు, తదితర సాంకేతిక పరికరాలను అవసరమున్న చోట వినియోగించాలని సూచించారు. రంజాన్ మాసం సమీపిస్తున్న నేపథ్యంలో మసీదుల నిర్వహణకు ప్రతి నెల రూ.5000 ఆర్థిక సాయం పంపిణీకి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గన్నవరం ఎయిర్ పోర్టు నుండి హజ్ కి వెళ్లే యాత్రికులకు రూ. 1 లక్ష ఆర్థిక సాయం పంపిణీకి సంబంధించి గైడెన్స్ తయారు చేయాలని ఆదేశించారు. రాష్ట్రంలోని అన్ని మైనారిటీ సంక్షేమ ప్రభుత్వ కార్యాలయాలు ఈఆఫీస్ వాడాలని, పేపర్ ఫైళ్లను వెనక్కి పంపాలని ఆదేశించారు. రాష్ట్రంలోని దర్గాలు, పెద్దపెద్ద మసీదులు, హాస్టళ్లలో సీసీటీవీ లతో పర్యవేక్షణ చేసేందుకు చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. మైనార్టీలకు సంబంధించిన



ప్రభుత్వ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయిలో అర్హులకి అందేలా జిల్లాల వారీగా అధికారులు సమీక్షా సమావేశాలు, క్షేత్ర పర్యటనలు చేస్తూ ప్రజా సంబంధాలు కొనసాగించాలని సూచించారు. డీఎస్సీ కోచింగ్, మైనారిటీ రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఐఐటీ, నీట్ పోటీ పరీక్షలకు శిక్షణ, పూర్తయిన పిఎంజేవికే భవనాలకు సిబ్బంది, బడ్జెట్ కేటాయింపు, నంద్యాలలో ఏర్పాటు చేయబోయే స్కిల్ డెవలప్మెంట్ కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్, సిఈడీఎం శాఖ ఏర్పాటు, త్వరలో ఏపీపీఎస్సీ నోటిఫికేషన్ విడుదల నేపథ్యంలో మైనారిటీ సంక్షేమ శాఖ డైరెక్ట్ రిక్రూట్మెంట్ ఖాళీలను ఏపీపీఎస్సీ దృష్టికి తీసుకువెళ్లి నోటిఫై అయ్యేలా చర్యలు తీసుకోవడం, ప్రజా ఫిర్యాదులను పరిష్కరించేందుకు, ప్రజలకు సత్వర, ఖచ్చితమైన సమాచారం అందించేందుకు వీలుగా అన్ని చర్యలు చేపట్టాలని, వెబ్సైట్లను అప్డేట్ చేయాలని తదితర అంశాలపై సమీక్షలో అధికార యంత్రాంగంతో మంత్రి ఫరూక్ కూలంకషంగా చర్చించారు. తెలంగాణ నుంచి రావాల్సిన రూ. 50 కోట్లు, ఫైళ్లు, రికార్డులు పొందేందుకు హైదరాబాదుకు వెళ్లి అక్కడి అధికారులతో కలిసి రాబట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు

## వైసీపీ అంగన్‌వాడీ అనుబంధ సంఘం అధ్యక్షులుగా కుమ్మరి సురేష్ నియామకం

**బనగానపల్లె, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**
బనగానపల్లె నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అంగన్‌వాడీ అనుబంధ సంఘం అధ్య క్షులుగా కుమ్మరి సురేష్‌ను వైఎస్సార్‌సీపీ నియమించింది. ఈమేరకు బనగానపల్లె మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డిని శుక్రవారం కుమ్మరి సురేష్ మర్యాద పూర్వకంగా కలిసి శాలువ కప్పి పూల



మాలతో సత్కరించారు. ఈ సందర్భంగా కుమ్మరి సురేష్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో పార్టీ పదవి అప్పగించిన వైఎస్సార్ సీపీ అధ్య క్షు లు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి, ఇందుకు కృషి చేసిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. వైసీపీ జిల్లా ప్రచార కార ్యదర్శి సిద్దంరెడ్డి రాంమోహన్ రెడ్డి, ఈడిగ వెంకటేశ్వర్లు(దేవుడు), యాగంటిపల్లె శంకర్‌రెడ్డి, వెంకట సుబ్బయ్య, కలాం, జగదీశ్వరరెడ్డి, కైప ప్రతాప్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యంలో.. భారీ కోత..!

**- లబోదిబోమంటున్న డీలర్లు - ప్రజలకు ఏం సమాధానం చెప్పాలని ఆవేదన**
**- కోత విధించిన బియ్యం ఎవరి చేతుల్లోకి వెళ్లినట్లు..?**

**ప్రతి నెల రేషన్ షాపుల ద్వారా ప్రజలకు అందించే నిత్యావసర సరుకుల్లో ఫిబ్రవరి నెలకు సంబంధించిన కోటాలో భారీ కోత పెట్టారని పలు గ్రామాల రేషన్ డీలర్లు విలేకర్ల ముందు వాపోయారు. బియ్యం గోడౌన్ నుండి పత్రి నెల తమకు కేటాయించిన అలర్ట్‌మెంట్ ప్రకారం బియ్యం వచ్చేవని ఈసారి మాత్రం చాలామంది డీలర్లకు ఒక్కొక్కరికి 6క్వింటాళ్ల నుండి 16క్వింటాళ్ల వరకు కోత విధించారని ఈ విషయాన్ని గోడౌన్ సిబ్బందిని అడిగితే తమకు ఇచ్చినవే మీకు ఇచ్చామని సమాధానం చెబుతున్నారని గట్టిగా అడిగితే ఇలా ప్రతి ఏడాది ఒకసారి కోత ఉంటుందని పొంతన లేని సమాధానం చెబుతున్నారని డీలర్లు ఆవేదన చెందుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో కార్డుదారులందరికి పూర్తిస్థాయిలో బియ్యం ఎలా వేయాలని రేషన్ డీలర్లు వాపోతున్నారు.**



**పెద్దకడుబూరు, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:**
ఈ విషయాన్ని మండల రెవెన్యూ అధికారులకు చెప్పడానికి డీలర్లు జంకుతున్నారు. బియ్యం విషయమై అధికారులను ప్రశ్నిస్తే ఏదో ఒక కారణం చేత తమ షాపులపై తనిఖీల పేరుతో ఇబ్బందులు పెడతారేమోనని ఎందుకు మనకొచ్చిన గొడవ ఉన్న బియ్యాన్నే పంపిణీ చేస్తే సరిపోతుందని డీలర్లు చర్చించుకుంటున్నారు. చాలా గ్రామాల్లో నేటి వరకు రేషన్ బియ్యాన్ని డీలర్లు పంపిణీ చేయలేదు. కోత విధించిన రేషన్ బియ్యం ఎవరి చేతుల్లోకి వెళ్లాయో తెలియాల్సి ఉంది. సక్రమంగా బియ్యం పంపిణీ చేస్తేనే కార్డుదారులకు 2లేదా3కేజీల వరకు కొలతలు తేడా వస్తాయని కార్డుదారులు పలు సందర్భాల్లో విమర్శిస్తున్నారు. ఇలా భారీ స్థాయిలో బియ్యం కోత పెట్టడం వల్ల ప్రజలకు ఏ స్థాయిలో బియ్యం అందుతాయో వేచిచూడాల్సి ఉంది. మండలంలో నాలుగైదు షాపులు మినహా మిగతా రేషన్‌షాపులకు భారీగా బియ్యంలో కోత పెట్టినట్లు తెలుస్తుంది. ఈ కోతకు గురైన బియ్యం సంబంధిత సిబ్బందికి సంవత్సరం వాటా ఇచ్చేందుకే ఇలా కోత పెట్టి ఉండవచ్చని మరికొంతమంది చర్చించుకుంటున్నారు. ఏది ఏమైనా దీనిపై మండల తహశీల్దార్, సంబంధిత అధికారులు స్పందించి కోత విధించిన బియ్యాన్ని ప్రజలకు పంపిణీ చేసేలోపు తమకు కోటాను అందించి న్యాయం చేయాలని డీలర్లు విజ్ఞప్తి చేస్తున్నారు.

## వైభవంగా శ్రీ బేతంచర్ల బరక సంజీవరాయ రథోత్సవం..

**మిడుతూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**
మండలంలోని రోల్లపాడు గ్రామ పరిధిలో కొలువైన ఇలవేల్పు శ్రీ బేతంచెర్ల బరక సంజీవరాయ రథోత్సవం అత్యంత వైభవంగా జరిగింది. 14వ వార్షికోత్సవం సందర్భంగా బరక సంజీవరాయ సంబరాలు ఆరంభమయ్యాయి. శుక్రవారం ఉదయం బండలాగు పోటీలు ప్రారంభంగా, అనంతరం దేవాలయం ఆవరణలో సీతారాముల కళ్యాణం భక్తిశ్రద్ధలతో భక్తులు జరుపుకున్నారు. సాయంత్రం వేద పండితుల మంత్రోత్సవాలను, భాజా భజంత్రీల, మధ్య ఊరేగింపుగా బరక సంజీవ రాయుడు బయలుదేరి రథోత్సవంలో ఆశీనులయ్యారు. అనంతరం రథోత్సవం ముందుకు సాగి దేవాలయం ఆవరణలో తిరిగి యధా స్థానానికి చేరుకుంది. జై భరక సంజీవరాయ అంటూ ఆ ప్రాంతమంతా భక్తులు నినాదంతో మారుమరోగింది. ఎందరికో ఇంటి ఇలవేల్పు అయిన బరకరంజీవ రాయ స్వామి ఆశీస్సులు భక్తులు పొంది పునీతులయ్యారు. దేవాలయం ఆధ్వర్యంలో దాతలు సహకారంతో భక్తులకు అన్నదానం నిర్వహించడం జరిగింది. అదేవిధంగా నందికొట్కూరు రూరల్ సీఐ సుబ్రహ్మణ్యం, ఎస్సై ఓబులేసులు తమ సిబ్బందితో సంబరాల ఆరంభమైనప్పుడు నుండి భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలవకుండా పర్యవేక్షిస్తూ రథోత్సవ కార్యక్రమం పూర్తయ్యేలా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో దేవాలయ కమిటీ చైర్మన్ పే రెడ్డి మురళి మోహన్ రెడ్డి, సర్పంచ్ పేరెడ్డి వెంకటరామిరెడ్డి, మాజీ సర్పంచ్ స్వామి రెడ్డి, రామకృష్ణారెడ్డి, గ్రామ పెద్దలు, దేవాలయ కమిటీ నిర్వహికులు, పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు భాష గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు

**కర్నూలు విద్య, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** విద్యార్థులు భాష, గణితంలో పునాది బలంగా ఉంటేనే అద్భుతమైన ఫలితాలు సాధించవచ్చని జిల్లా విద్యాశాఖాధికారులు పేర్కొన్నారు. ఈసందర ్భంగా శుక్రవారం ఉమ్మడి కర్నూలు జిల్లా ఎఫ్ ఎల్ ఎన్ ఆరు రోజుల శిక్షణా కార్యక్రమం శ్రీరాఘవేంద్ర బిఈడి కళాశాల యందు జరుగుతుందన్నారు. విద్యార్థుల అభ్యసన మెరుగుపడాలంటే ఖచ్చితంగా బోధన అభ్యాసన సామాగ్రి వినియోగించాలన్నారు. ఉపాధ్యాయులు ఒకరితో ఒకరు అనుభవాలు పంచుకోవడానికి రెసిడెన్షియల్ శిక్షణా కార్యక్రమాలపై సానుకూల దోరణి కలిగి ఉండాలన్నారు. ఈశిక్షణ కార్యక్రమంలో టిఎల్ఎం మేళాను సందర్శించి ఉపాధ్యాయులు తయారుచేసిన టిఎల్ఎంను అభినందించారు. డిఈవో మాట్లాడుతూ శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో అమలుచేసే బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు.మండల ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులు గణితంలో పునాది బలంగా ఉంటే మంచి ఫలితాలు సాధించేందుకు అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో ప్రథమ్ జిల్లా కో-ఆర్డినేటర్ దావీదు, కేఆర్ ్పిలు, డిఆర్పీలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల పట్ల భయం వీడాలి

**సిఐ రాము, కమీషనర్ రమేష్‌బాబు**

**ఆత్మకూరు,ఫిబ్రవరి07,ప్రభాతవార్త:** పదవతరగతి పరీక్షలపై విద్యార్థులు భయం విడాలని సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాము, మున్సిపల్ కమీషనర్ రమేష్‌బాబు, ఎస్‌వి డైరెక్టర్ సాయి ప్రణీత్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు దినేష్‌లు అన్నారు. శుక్రవారం పట్టణంలోని థేరిసా జూనియర్ కళాశాల నందు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ప్రజ్ఞ వికాసం పదవ తరగతి విద్యార్థులకు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు భయందోళనకు గురి కాకుండా ప్రతి ఒక్కరు పదవతరగతి పరీక్షలో పాల్గొని మంచి ర్యాంకులు సాదించాలన్నారు. జీవితానికి పదవ తరగతి పరీక్షలు మొదటి మెట్టు అన్నారు. భయందోళన చెందకుండా పోటీ పరీక్షలో ముందుండి సమాజంలో జరిగే వాటిపై పోటిపడి విజయం సాదించాలన్నారు. ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో ప్రజ్ఞ వికాసం నిర్వహించడం మంచిదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి ప్రశాంత్, బాలాజి, అంజి, దిలీప్, రవి, చిన్న, ఇర్ఫాన్, తదితరులు పాల్గోన్నారు.

## ప్రభుత్వ స్థలాల్లో అక్రమ కట్టడాలను కూల్చివేత

**పత్తికొండ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టణ సమీపంలో ఉన్న కాశరెడ్డినాయన గుడి వెనుక భాగమున జగన్‌మోహన్‌రెడ్డి కాలనీలో ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి అక్రమ కట్టడాలను తహసిల్దార్ రమేష్ ఆధ్వర్యంలో తొలగించారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతు అక్రమ కట్టడాలకు పాల్పడితే చర్యలు తప్పవని, బినామీ పట్టాలు ఉన్న మ్యాన్యువల్ పట్టా ఉన్న ఊరుగాను ఊరు పత్తికొండ పట్టణ వారికే పట్టాలు చెల్లుతాయని లేక పోతే సుధీర ప్రాంతాలు గ్రామాల్లో వివిధ గ్రామాల్లో చెందిన వారికి పట్టారు ఇచ్చారు. ఆ పట్టాలను రద్దు చేస్తామని ఆయన తెలిపారు. కలెక్టర్ ఆదేశాల మేరకు అక్రమ కట్టడాలను, కబ్జాలు చేసిన తొలగిస్తామని ఆయన తెలిపారు.

## ఘనంగా నూతన ఆలయ,అమ్మవారి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం



**గోనెగండ్ల ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** గోనెగండ్ల మండల పరిధిలోని ఐరన్‌బండ గ్రామంలో నూతనంగా నిర్మించిన సుంకులాపరమేశ్వరి దేవి ఆలయం, సుంకలాపరమేశ్వరి,మారెమ్మ దేవి, లింగమయ్య స్వామి, గోపురకళశం. ధ్వజస్తంబం, బొడ్డురాయి, వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం శుక్రవారం ఘనంగా భక్తులు నిర్వహించారు.ప్రతిష్ట పూజ కార్యక్రమంకు ముందు ప్రముఖ అర్చకులు యాగాలు నిర్వహి ంచారు. గంగామాత కళసంను గోపుర కళశంను గ్రామ పురవీదుల గుండా ఊరేగించి ప్రత్యేక పూజలు చేశారు.గణేశ, నవగ్రహ కళశపూజ,అష్ట దిక్కుల కళశపూజ,శిలా విగ్రహాల జలాధివాసం,ధాన్యదివాసం, హోమం నక్షత్ర కళశ పూజ,యంత్ర ప్రతిష్ట చేశారు.ఈ ప్రతిష్ట కార్యక్రమంకు గ్రామస్థులే కాక ఆదోని,ఎమ్మిగనూరు,కర్నూలు, బళ్లారి,రాయచూరు, తదితర ప్రాంతాల నుంచి భక్తులు పెద్ద ఎత్తున హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు.అన్నదాన కార్యక్రమం,సాయంత్రం భజన కార్యక్రమం నిర్వహించారు.ఎమ్మెల్యే ప్రత్యేక పూజలుః-ఐరన్‌బండ గ్రామంలో నూతనంగా నిర్మించిన దేవాలయం, సుంకులాపరమేశ్వరి, మారెమ్మదేవి,ప్రత్యేక పూజలు ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వరరెడ్డి నిర్వహించారు.అలాగే వాల్మీకి మహర్షి విగ్రహంకు ఎమ్మెలే ్య బీవీ ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో పంటలు సకాలంలో పండి గ్రామస్థులు సుఖంగా ఉండాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో గ్రామ పెద్దలు.టీడీపీ నాయకులు నజీర్‌సాహెబ్,ముల్ల మాభాషా,చిన్న పెద్దయ్య, అల్లాబకాష్,గొల్ల,రాముడు,చిన్నరంగూల్ భాషా,వలి, తిరుపతయ్యనాయుడు,నూరఅహ్మద్, రంపూరం రఫిక్,తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సులో గుండెపోటుతో వ్యక్తి మృతి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న వ్యక్తి గుండెపోటుతో మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే మృతుడు తాడిపత్రి నుండి వయా కొలిమిగుండ్ల, వొద్దిరాళ్ల, జమ్మలమడుగు వెళ్లే బస్సులో జమ్మలమడుగు వరకు టికెట్ తీసుకుని ప్రయాణిస్తున్నాడు. ఆర్టీసీ బస్సు కొలిమిగుండ్లకు చేరుకున్న సమయంలో కండెక్టర్ సదరు ప్రయాణికుడు మృతి చెందాడని గమనించి బస్సును స్తానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకువెళ్లాడు. కాగా మృతుడి వివరాలు తెలియాల్సి ఉంది.

## నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనతను నివారించవచ్చు-ఎంపిడిఓ సుహాసినమ్మ

**వెల్దుర్తి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** పిల్లలు,విద్యార్థులకు నులిపురుగుల నిర్మూలనతో రక్తహీనతను నివారించవచ్చని వెల్దుర్తి ఎంపిడిఓ సుహాసినమ్మ తెలిపారు.జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమానికి సంబంధించి స్థానిక ఎంపిడిఓ కార్యాలయంలో శుక్రవారం గోవర్ధనగిరి పిహెస్‌సి వైద్యుల ఆధ్వర్యంలో ఎంపిడిఓ సుహాసినమ్మ చేతుల మీదుగా నులిపురుగుల నిర్మూలన అంశాల పోస్టర్‌ను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ ఈనెల 10వ తేదిన జరిగే జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో 400 ఎంజి మాత్రలు అన్ని అంగన్‌వాడీ,మండలంలోని అన్ని పాఠశాలల్లో,కళాశాలలో చిన్నారులు,విద్యార్థులకు ఇవ్వడం జరుగుతుందన్నారు.విద్యార్థుల తల్లితండ్రులు ఈనెల10న వారిని బడికి పంపి మాత్రలు మింగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గోవర్ధనగిరి పిహెచ్‌సి వైద్యులు డాక్టర్.నవీన్‌కుమార్, డాక్టర్.శీధర్‌రెడ్డి, సూపర్‌వైజర్ ఎస్.నాగలక్ష్మీ,సంచార చికిత్స హెల్త్‌అసిస్టెంట్ నాగన్న తదితరులు పాల్గొన్నారు.

## భద్రకాళీ వీరభద్రస్వామి రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మేల్యే



**పత్తికొండ,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** మండల పరిధిలోని హోసూరు గ్రామంలో కన్నుల పండువలా జరిగిన భద్రకాళీ వీరభద్రస్వామి రథోత్సవంలో పత్తికొండ ఎమ్మేల్యే కెఈ శ్యాంకుమర్ పాల్గొని స్వామివార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితుల మంత్రోచ్చరణాలతో, మంగళవాయిద్యాలు మోగుతుండగా భక్తుల హర్షధ్వనాల మధ్య భద్రకాళి వీరభద్రస్వామి మహారథోత్సవానికి ఎమ్మేల్యే పూజలు చేసి రథాన్ని ముందుకు లాగారు. రథం ముందుకు సాగుతుండగా నందికోల నత్యాలు, కోలాటాలు,ప్రత్యేక వేషధారణలు, బొమ్మల ప్రదర్శన,భీరప్పడోళ్ళు, తప్పెట్లతో స్వాగతం పలుకుతుండగా భక్తులు గోవిందా గోవిందా అంటు జయజయధ్వనాలు చేశారు. ఈ కార్యక్రమంలో బత్తిన వెంకట్రాముడు, సాంబశివారెడ్డి, తుగ్గలి నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల ఆర్టీసి బస్టాండులో వాహనాదారుల ఇక్కట్లు

**-జిల్లా కేంద్రంలో ఒకే ఒక పార్కింగ్ స్టాండ్**



**నంద్యాల హాస్పటల్,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** వివిధ చోట్ల ఉద్యోగాలు చేసే వారు తమ వాహనలను ఆర్టీసి బస్టాండులో తమ వాహనాలకు భద్రత ఉంటుందని తగిన రుసుం చెల్లించి వాహనాలు పార్కు చేసి విధులకు ఆర్టీసి బస్సులలో వెళుతుంటారు. అయితే జిల్లా కేంద్రం అయిన ఇక్కడ ఒకే పార్కింగ్ స్టాండు ఉండడంతో వాహనాలు వందల సంఖ్యలో పార్కింగ్‌లో పెట్టడంతో షెడ్డు చాలక వాహనాలు బయటనే పెట్టడంతో వాహనాలకు తీసుకునేందుకు వాహనాల దారులు తీవ్ర ఇబ్బందులు పడుతు వాహనాలకు రక్షణలేదని టెండర్‌దారుడు అడిగినంత డబ్బు చెల్లిస్తున్న వాహనలు ఎండకు,వానకు తడిసి పోతున్నాయని, అడిగిన టెండర్‌దారుడు పపట్టించుకోవడంలేదని, గతంలో రెండు పార్కింగ్ స్టాండులు ఉండేవని ప్రస్తుతం ఒకే వ్యక్తి ఇవ్వడంతో అతను ఇష్టానుసారంగా వ్యవహరిస్తూ వాహనాలకు భద్రత లేకుండా చేస్తున్నాడని అయిన ఆర్టీసీ అధికారులు పట్టించుకోవడంలేదని వాహనాదారులు వాపోతున్నారు. వాహనాదారులు ఇంత ఇబ్బంది పడుతున్న ఆర్టీసీ అధికారులు పట్టించుకోక పోవడంపై అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని వాహనాదారులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన ఆర్టీసీ అధికారులు స్పంధించి వాహనాదారులకు కలుగుతున్న ఇబ్బందులను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## ప్రభుత్వ శాఖల ద్వారా ఉద్యోగ నియామకాలు చేపట్టాలి

- ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించాలని రాష్ట్ర కేబినెట్ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలి
- ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ విధానంలోకి మార్చు చేయాలి
- ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్స్ ఔట్ సోర్సింగ్ వార్డెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షురాలు సుధారాణి



**ఆలూరు రూరల్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** ప్రభుత్వ శాఖల్లో వివిధ విభాగాల్లో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా భర్తీ చేయాలని రాష్ట్ర మంత్రి మండలి నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని ఏపీ మోడల్ స్కూల్ గర్ల్స్ హాస్టల్ ఔట్ సోర్సింగ్ వార్డెన్ అసోసియేషన్ జిల్లా అధ్య క్షురాలు సుధారాణి ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఆమె మాట్లాడుతూ ప్రైవేట్ ఏజెన్సీల ద్వారా నియామకాలు జరిపితే పాదర్శకత లోపించి నిజమైన మెరిట్ ఉన్న అభ ్యర్థులకు అన్యాయం జరుగుతుందన్నారు. రాజకీయ ప్రమేయం అధికమవుతుందన్నారు. రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలుకాదన్నారు. ప్రభుత్వం నేరుగా నియామక ప్రక్రియ నిర్వహించి ఆంధ్రప్రదేశ్ కార్పొరేట్ ఔట్ సోర్సింగ్ సంస్థ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రైవేట్ ఏజెన్సీలు ఔట్ సోర్సింగ్ నియమాకాల్లో పెద్దఎత్తున అవినీతి, అక్రమాలకు పాల్పడిన చరిత్ర ఉందన్నారు. పెద్దఎత్తున నిరుద్యోగుల నుండి డబ్బులు వసూళ్లు చేసి దళారులు తయారైందన్నారు. నియమకాల్లో పారదర్శకత సామాజిక న్యాయాన్ని అమలు చేయాల్సిన బాధ ్యత ప్రభుత్వం పై ఉందని ఆమె అన్నారు. ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను కాంట్రాక్ట్ పద్దతిలోకి మార్చి ఆయా డిపార్ట్‌మెంట్లు నేరుగా జీతాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు.

## కోటపాడులో కూలిన మట్టి మిద్దె



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోటపాడు గ్రామంలో మట్టిమిద్దె కూలి రెండు ఎద్దులకు తీవ్ర గాయాలయ్యాయి. వివరాల్లోకి వెళితే కోటపాడు గ్రామానికి చెందిన మర్రిబోయిన వెంకటేశ్వర్లు మట్టిమిద్దెలో ఎద్దులను కట్టేసి బయట నిద్రిస్తుండగా ఒక్కసారిగా మిద్దె కూలిపోవడంతో ఇంట్లో సామాన్లన్ని దెబ్బతినడంతోపాటు ఎద్దులకు గాయాలయ్యాయి. చలి తీవ్రంగా ఉన్న బయట పడుకోవడం వలన ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారని స్థానికులు చర్చించుకుంటున్నారు.

## మంత్రి బీసీ ఆదేశాలతో పెట్నికోటలో నూతన బోర్లు



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని పెట్నికోట గ్రామంలో శుక్రవారం మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి ఆదేశాల మేరకు రెండు నూతన బోర్లు వేయించినట్లు గ్రామ తెలుగు యువత మండల అధ ్యక్షులు గొంగటి ఉసేన్‌రెడ్డి తెలిపారు. గ్రామంలోని బీసీ కాలనీలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం ఒక బోరు, మినరల్ వాటర్ ప్లాంట్ దగ్గర మరో బోరు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. గ్రామంలో నీటి సమస ్య పరిష్కారమయే ్య అవకాశం ఉందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

## మాలల యుద్ధ గర్జనను జయప్రదం చేయండి



**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం మాలల యుద్ధ గర్జన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర ఉపాధ ్యక్షులు దస్తగిరి, దళిత సంఘం సీనియర్‌నేత సుబ్బరాయుడులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదిన మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మాలల యుద్ధగర్జన మహాసభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. వర్గీకరణ చట్టవ్యతిరేకమన్నారు. ఈ కార ్యక్రమంలో మద్దిలేటి, నాగరాజు, ఓబులేసు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## మాలల యుద్ధ గర్జనను జయప్రదం చేయండి

**కొలిమిగుండ్ల, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల కేంద్రంలో శుక్రవారం మాలల యుద్ధ గర్జన గోడపత్రికను విడుదల చేశారు. ఈ సందర్భంగా మాలమహానాడు రాష్ట్ర ఉపాధ ్యక్షులు దస్తగిరి, దళిత సంఘం సీనియర్‌నేత సుబ్బరాయుడులు మాట్లాడుతూ ఈనెల 23వ తేదిన మాలమహానాడు ఆధ్వర్యంలో నిర్వహించతలపెట్టిన మాలల యుద్ధగర్జన మహాసభను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా వారు పిలుపునిచ్చారు. వర్గీకరణ చట్టవ్యతిరేకమన్నారు. ఈ కార ్యక్రమంలో మద్దిలేటి, నాగరాజు, ఓబులేసు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎ నాగులాపురంలో స్మశాన స్థలంపై రేగిన వివాదం

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** కల్లూరు మండలం అయ్యవారి నాగులాపురంలో బోయ కృష్ణ చనిపోతే ఆ శావాన్ని పాతిపెట్టడానికి కొందరు పెద్దలు అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ స ్థలం ప్రభుత్వ స్థలం కాదని మా భూమి అని ఇక్కడ భూస్థాపితం చేయడం కుదరదని చెప్పడంతో గ్రామంలో కొన్ని గంటల పాటు ఉద్రిక్తత నెలకొంది. అయితే ఆ గ్రామానికి కొన్ని సంవత ్సరాలుగా శ్మశాన వాటిక లేక తిప్పలు పడుతునా ్న ప్రభుత్వం ఇంతవరకు ఎటువంటి చర్యలు తీసుకోలేదు. సమస్యను గత కొన్ని సంవత ్సరాలుగా అధికారుల దగ్గరకు తీసుకుపోయినా కూడ గ్రామానికి అనుకొని ఉన్న ప్రభుత ్వ స్థలం ఉండి కూడ ఇవ్వకపోవడం ఎంతవరకు సమంజసమని గ్రామస్థులు అవేదన వ్యక్తం చేస్తున్నారు. అయితే శుక్రవారం జరిగిన సంఘటన ఉన్నతాధికారుల దృష్టికి తీసుకుపోవడంతో స్పందించిన కల్లూరు మండల రెవిన్యూ అధికారి ఆంజనేయులు పోలీస్ అధికారులతో సంఘటన స్థలానికి చేరుకొని గ్రామపెద్దలను గ్రామస్థులను అడిగి సమస్యను తెలుసుకొని వారితో చర్చించి గత మూడు సంవత ్సరాలుగా ఎక్కడైతే చనిపోయిన వ్యక్తిని భూస్థాపన చేస్తున్నారో అక్కడే చేయాల్సిందిగా అందరిని ఒప్పించి సమస్య సద్దుమనిగించారు. ఈగ్రామానికి ఈ సమస్య రాకుండా మనిషి చనిపోతే భూస్థాపితం చేయడానికి కూడ స్థలం లేకపోవడం గ్రామస్థులు విచారం వ్యక్తం చేస్తున్నారు.

## ఎరువుల దుకాణాలు తనిఖీ

**చాగలమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంలోని మండల పరిధిలోని శ్రీలక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్ ఎరువుల దుకాణం, పలు దుకాణాలను మండల వ్యవసాయ అధికారి రంగ నేతాజీ శుక్రవారం అకస్మికంగా తనిఖీ చేశారు. ఈతనిఖీల్లో భాగంగా దుకాణాలో ్లని ఎరువులకు సంబంధించిన రిజిష్టర్‌లను, నిల్వ ఉంచిన స్టాక్‌లను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుకాణదారులు గోడౌన్‌లలో నిల్వ ఉంచిన యూరియా స్టాక్, 113 బస్తాలు పిపిఎల్‌కు కంపెనీకి సంబంధించిన రూ.30,180ల విలువ గల యూరియా స్టాక్‌ను సరైన బిల్లులు లేనికారణం చేత అమ్మకాలు నిలుపుదల చేయడం జరిగిందన్నారు. వాటికి సంబంధించిన బిల్లులు వారంలోపు సమర్పించాలని లేనియెడల సదరు స్టాక్‌ను సీజ్‌చేసి కేసు నమోదుచేస్తామని హెచ్చరించారు. అధిక ధరలకు యూరియాను అమ్మితే లైసెన్సులు రద్దుచేస్తామన్నారు. ఈతనిఖీల్లో వ్యవసాయ విస్తరణాధికారి గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొనా ్నరు.

## పంట నమోదు వివరాల తనిఖీలో జిల్లా జాయింట్ కలెక్టర్



**వెల్దుర్తి,ఫిబ్రవరి7,ప్రభాతవార్త:** వెల్దుర్తి మండలంలోని రైతుసేవా కేంద్రం సిబ్బంది,విఆర్వోలు సంయుక్తంగా చేసిన పంట నమోదు వివరాలను జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య శుక్రవారం క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆమె జిల్లా వ్యవసాయాధికారి వరలక్ష్మీతో కలిసి మండలంలోని సూదేపల్లి గ్రామంలో రైతు గొల్ల వెంకటేశ్వర్లు సాగు చేసిన ఉల్లి,వేరుశనగ పంటలను పరిశీలించి రైతుతో సాగు వివరాలను అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీమతి నవ్య,జిల్లా వ్యవసాయాధికారి పిఎల్.వరలక్ష్మీ,జిల్లా ఉద్యానవన అధికారి రామాంజనేయులు, తహశీలా ్దర్ చంద్రశేఖర్‌వర్మ,డిప్యూటీ తహశీలా ్దర్ గురుస్వామిరెడ్డి,మండల వ ్యవసాయాధికారి (ఏఓ)అక్బర్‌బాష,మండల సర్వేయర్ హేమంత్‌రెడ్డి,వెల్దుర్తి ఉద్యానవన అధికారి నరేష్‌రెడ్డి, విఆర్వో మద్దిలేటిస్వామి, ఆర్ఎస్‌కే సిబ్బంది కలాం,సచివాలయం సిబ్బంది,రైతులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్‌యార్డులో లోడింగ్ అన్‌లోడింగ్ హామాలిలకు యూనిఫాంలు

**కర్నూలు అర్బన్, ఫిబ్రవరి 8, ప్రభాతవార్త:** కర్నూలు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయం నందు లోడింగ్ అన్‌లోడింగ్ హామాలిలకు రెండు జతల యూనిఫాంలను కడప ప్రాంతీయ సంయుక్త మార్కెంటింగ్ సంచాలకులు సి రామాంజనేయులు చేతుల మీదుగా అందించారు. గతంలో లోడింగ్ అన్‌లోడింగ్ హామాలిలకు మార్కెట్ యార్డు కమిటీ నుండి ఇవ్వడం జరుగుతుందని అదేవిధంగా ఈసారి కూడ ఇవ్వడం జరిగిందని తెలిపారు. యూనిఫాంలు అందుకున్న హామాలీలు మార్కెట్‌యార్డు కమిటీ వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎంపిక కార్యదర్శి ఆర్ జయలక్ష్మీ, ఏ నారాయణ మూర్తి, డిస్టిక్ అగ్రిట్రేడ్ అండ్ మార్కెట్ అఫీసర్స్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## 9న అవోపా ఆధ్వర్యంలో మెగా వైద్య శిబిరం

- మెగా వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఆదోని అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా

**ఆదోనిలీగల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త;** ఆదోని పట్టణంలో మొట్టమొదటిసారిగా కనీవినీ ఎరుగని రీతిలో 15 మంది డాక్టర్లతో 35 మంది వైద్య సిబ్బంది, మూడు పెద్ద ఆసుపత్రుల అనుసంధానంతో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ వారి(అవోపా), వామ్ ఆధ్వర్యంలో ఈనెల 9వ తేదీన మెగా వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదోని అవోపా అధ్యక్షులు వంకదారు శ్రీనాథ్‌గుప్తా తెలిపారు. ఈ మేరకు శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఈనెల 9వ తేదీన ఆదివారం పట్టణంలోని వాసవీ కళ్యాణ మండపంలో మెగా వైద్యశిబిరం ఉంటుందన్నారు. కర్నూలు ప్రైమ్ ప్లస్, నంద్యాల శాంతిరామ్, మధు ఆసుపత్రి, ఎన్టీఆర్ వైద్యసేవ సహకారంతో ప్రముఖ ఎన్నారై కాకుబాళ్ నగేష్ సౌజన్యంతో ఉచిత సంతాన సాఫల్య, కంటి ఆపరేషన్లు, గొంతు, ముక్కు, చెవి శిబిరం జరుగుతుం దన్నారు. గ్రామ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## పిల్లలను బాగా చదివించి ప్రయోజకుల్ని చేయండి

**- చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యం**

**- జడ్జి ఎం.ఎల్.సాయి సుభాష్**



**ఆదోనిలీగల్, ఫిబ్రవరి07, ప్రభాతవార్త;** కార్మికులు వారి పిల్లలను బాగా చదివించి ప్రయోజకుల్ని చేయాలని ఆదోని ఫస్ట్ క్లాస్ అడిషనల్ జడ్జి ఎం.ఎల్.సాయి సుభాష్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయసేవా అధికార సంస్థ ఆదేశాల మేరకు ఆదోని మార్కెట్‌యార్డులో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన జడ్జి ఎం.ఎల్.సాయి సుభాష్ మాట్లాడుతూ పిల్లలను బాగా చదివించుకుంటే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్మికులుగా మార్చవద్దని, చదువుతోనే అన్నీ సాధ్యమవుతాయని, పిల్లలను బాగా చదివించాలని పిలుపునిచ్చారు. అలాగే కార్మికులకు ఉన్న చట్టాల గురించి, ఉచిత న్యాయ సహాయం గురించి వివరించారు. ప్రతిఒక్కరూ చట్టాల గురించి తెలుసుకోవాలని, చట్టాలను వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శివరాముడు, న్యాయ వాదులు శ్రీధర్, మార్కెట్‌యార్డు అధికారులు, సిబ్బంది, కార్మికులు పాల్గొన్నారు.

## నంద్యాలలో ఆధునిక వైద్యసేవలు అందుబాటులో



**నంద్యాల టెక్కె, 07 ఫిబ్రవరి, ప్రభాతవార్త:** అన్ని విభాగాలకు చెందిన ఆధునిక వైద్యసేవలు నంద్యాలలో అందుబాటులో ఉన్నాయని ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ జి.రవికృష్ణ పేర్కొన్నారు. నంద్యాల పట్టనం శ్రీనివాసనగర్‌లోని శ్రీకరి ఆస్పత్రిలో ల్యా ప్రొస్కోపిక్ సర్జన్ డాక్టర్ నరేష్‌కుమార్, అనస్థీషియా నిపుణురాలు డాక్టర్ శ్రీనిజ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ల్యాప్రోస్కోపిక్ సర్జికల్ విభాగాన్ని డాక్టర్ రవికృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా వైద్యులు జి.రవికృష్ణ, మధుసూదన్‌రావులు మాట్లాడుతూ నంద్యాలలో ఆధునిక వసతులతో లా ్యప్రోస్కోపిక్ విభాగం ఏర్పాటు చేయడం అభినందనీయమని మహానగరాల్లో లభించే ఆధునిక వైద్యసేవలు నంద్యాలలో కూడా అందుబాటులో ఉన్నాయని నంద్యాల, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో వైద్యులు మధుసూదన్‌రెడ్డి, జఫ్రుల్లా, వసుధరాణి, నర్మద, విజయ్‌బాబు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## నిత్యన్నదాన వితరణ పథకంనకు దాతలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు,పిబ్రవరి07,ప్రభాతవార్త:**శ్రీశైలం మహాపుణ్య క్షేత్రంలో దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యఅన్నదాన వితరణ పథకంనకు తిరుపతి వాస్తవ్యులు డి.జలందరమ్మ కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును,అదే విధంగా అనంతపురం వాస్తవ్యులు జి.శకుంతల కుటుంబ సభ్యులు రూ.1,00,116/-ల విరాళమును ఇరువురు దాతలు శుక్రవారంనాడు దాతలు ఏఈఓ స్వాములుకు, పర్యవేక్షకులు మల్లికార్జునకు అందజేసారు.విరాళం అందజేసిన దాతలకు దేవస్థానం తరుపున తగు రశీదు,ప్రసాదాలు, శేషవస్త్రం అందజేసి ఘనంగా సత్కరించారు.

## శ్రీశైలదేవస్థానంకు బంగారు వస్తువులు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి07, ప్రభాతవార్త:** శ్రీశైలదేవస్థానంకు శుక్రవారంనాడు అనంతపురం జిల్లా తాడిపత్రి వాస్తవ్యులు జె.సి.అశ్విత్‌రెడ్డి,శాసన సభ్యులు మరియు జె.సి.ప్రబాకర్‌రెడ్డి అనుదాత కుటుంబ సభ్యులతో కలసి 379గ్రాములతో తయారు చెయించిన బంగారు కూర్మ సింహాసనం,మరియు 249గ్రాములతో తయారు చెయించిన బంగారు పళ్లేంను దేవస్థానంనకు విరాళంగా సమర్పించడం జరిగింది.అమ్మవారి ఆలయ ప్రాంగణంలోని ఆశీర్వచన మండపంలో దాతలు వీటిని దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు,అమ్మవారి ఆలయ ప్రధానార్చకులు మార్కండేయస్వామి వార్లకు అందజేయడం జరిగింది.అనంతరం వారికి వేధాశీర్వచనముతో శ్రీస్వామిఅమ్మవార్ల శేషవస్త్రలను,ప్రసాదాలను అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఈఓ బి.మల్లికార్జునరెడ్డి,ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు,తదితరులు పాల్గోన్నారు.

## సమస్యల పరిష్కారానికి కృషిచేయండి



**చాగలమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** చాగలమర్రి పట్టణంతో పాటు మండలంలోని వివిధ గ్రామాల సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేయాలని ఆళ్లగడ్డ నియోజకవర్గ టిడిపి యువ నాయకులు భార ్గవ్‌రాంను టిడిపి బిసిసెల్ స్పోక్‌పర్సన్ చల్లా నాగరాజు యాదవ్ కోరారు. శుక్రవారం ఆళ్లగడ్డ పట్టణంలోని ఎమ్మెల్యే నివాసంలో భార్గవ్‌రాంను కలిసి మండలంలో అవసరమయ్యే అభివృద్ ధి అంశాలు, గ్రామీణ రోడ్లు, చాగలమర్రి పట్ ్టణంలోని ఆర్టీసి బస్టాండ్, సీసీ రోడ్లు, డ్రైనేజీ తదితర సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన ఎమ్మెల్యే భూమా అఖీల ప్రియతో మాట్లాడి సమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని హామి ఇచ్చారు. ఈకార్యక్రమంలో టిడిపి నాయకులు సురేష్‌కుమార్‌రెడ్డి, ఫెస్టిసైడ్స్, ఫెర్టిలైజర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దస్తగిరి, కసినేని ఓబులేసు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు పరీక్షల్లో ప్రతిభ చాటాలి

**-మండల ప్రతే ్యక అధికారి**



**చాగలమర్రి, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త:** సంక్షేమ వసతి గృహాల్లో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థినిలు కార్పొరేట్‌కు ధీటుగా విద్యను అభ్యసించి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించి ప్రతిభ కనబరచాలని మండల ప్రతే ్యక అధికారి, జిల్లా బిసి వేల్ఫేర్ అఫీసర్ ముస్తాక్ అహమ్మద్ పేర్కొన్నారు. శుక్రవారం స్థానిక వెనకబడిన తరగతుల వసతి గృహాన్ని సందరి ్శంచారు. ఈసందర ్భంగా వంట గదులను, విద్యార్థినిలు ఉన్న గదులను, పలు వసతులను, రికార్డులను పరిశీలించి విద్యార్థినిల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ వార్డన్‌లు విద్యార్థుల విద్యాప్రమాణాలు వారి బాగోగులు ఎప్పటికప్పుడు తెలుసుకోవాల్సి ఉంటుందన్నారు. వారికి మెను ప్రకారం మంచిభోజనం అందించాలన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, తదితర మౌలిక వసతులు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరరం రాష్ట్ర ఉత్తర్వుల మేరకు జిల్లా కలెక్టర్ అదేశాల మేరకు విద్యార్థినిలకు పరీక్షలకు అవసరమయ్యే పరీక్ష సామాగ్రీ రైటింగ్ ప్యాడ్స్, కాంబాక్సులు, పెన్నులు అందజేశారు. ఈయన వెంట ఎంపీడిఓ రాజేంద్రప్రసాద్, ఎంఈఓ-2 నయంతుల్లా, వార్డన్ తదితరులు ఉన్నారు.

## సీజ్ చేసిన మద్యం,నాటుసారా ధ్వంసం

**నందికొట్కూరు,ఫిబ్రవరి 7,ప్రభాతవార్త:** స్తానిక ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసులలో పట్టుబడిన నాటుసారా, మద్యం బాటిళ్ళను ఎక్సైజ్ శాఖ అధికారులు ధ్వంసం చేశారు. శుక్రవారం జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నంద్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరిన్‌డెంట్ రాముడి పర్యవేక్షణలో కేసులలో పట్టుబడిన 133 లీటర్ల నాటుసారా, 177 లీటర్ల మద్యం, 67 బీరు బాటిళ్ళను ధ్వంసం చేశారు.ఈ కార్యక్రమంలో నందికొట్కూరు ఎక్సైజ్ సి.ఐ.రామాంజనేయులు, ఎస్సై జఫరుల్లా, సిబ్బంది పాల్గొన్నారు.మద్యం దుకాణాల దరఖాస్తులకు చివరి తేదీ 8

నందికొట్కూరు ఎక్సైజ్ శాఖ పరిధిలో ఈడుగ, గౌడు, గౌడ కులస్తులకు రిజర్వేషన్ క్యాటగిరీల కింద మంజూరు అయిన దుకాణాలకు దరఖాస్తు చేసుకునేందుకు 8వ తేదీ ముగుస్తుందని అసిస్టెంట్ ఎక్సైజ్‌శాఖ అసిస్టెంట: సూపరిన్‌డెంట్ రాముడు తెలిపారు. విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు నందికొట్కూరు మున్సిపాల్టి,జూపాడుబంగ్లా, పగిడ్యాల మండలంలో మొత్తం మూడు దుకాణాలను రిజర్వేషన్ కింద కేటాయించడం జరిగిందని అర్హులైన వారు కులధృవీకరణ పత్రం జతచేసి స్వేచ్ఛగా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన తెలిపారు.

# వైద్య వృత్తి ముసుగులో.. 30 కోట్లు విలువచేసే స్థలం కబ్జా

**: సవరణ డాక్యుమెంట్ సృష్టించి మరీ కబ్జా**

**: కొలతలు వేయకుండా అడ్డుకున్న నాటి శాసనసభ్యులు**

**: న్యాయం చేయాలని వేడుకుంటున్న కే శ్రావణి**

**నంద్యాల, ఫిబ్రవరి 7, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల రైతు నగరులో వైద్యవృత్తిముసుగులో రూ 30కోట్లు విలువ చేసే భూమిని కబ్జా చేశారని బాదితులురాలు కే శ్రావణి మీడియా ముందు వాపోయారు. అమె అరోపించిన వివరాల మేరకు నంద్యాల మండంలోని రైతు నగరులో 30కోట్లు విలువ చేసే ఈ పొలాన్ని డాక్టరుయ మదుసూదనరావు కబా .జ చేశారని కే శ్రావణి అరోపించారు. డాక్టరు మదుసూదన్ రావుకు అప్పటి యంయల్ఎ శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి డిటి రమాదేవి, సబ్ రిజిష్టారు సునంద సహాయ సహకారుల అందించారని అరోపించారు. ఈ అస్తి మా పూర్వికులకు సంబందించయిన 110-55లో డ్యాకుమెంటు నెంబరు 75-1990.56పేరుతో డ్యాకుమెంటు ఉన్నాయని అన్నారరు. మా స్థలాన్నిడాక్టరు మధుసూదన్‌కావు కబా జ చేశారని అరోపించారు. ప్రస్తుతము నేను అళ్లగడ్డలో ఉండడ వల్ల మాస్థలం కబ్జా గురైందని 2019లో తెలిసిందని చెప్పారు. న్యాయం కోసం తహశీలుదారు శ్రీనివాసులు వద్ద వెళ్లితే మీరు వైసిపికార్యకర్తనా టిడిపి కార్యకర్తనా అని అడిగారని అరోపించారు. వైసిపికార్యకర్త అయితే ఎమ్మెల్ఎనుంచి లెటరు తీసుకుని వస్తే న్యాయం చేస్తామని టిడిపి కార్యకర్త అయితే న్యాయం జరుగదని చెప్పారని అరోపించారు. రూ 50లక్షలు లంచము తీసుకుని అప్పటి టిడి రమాదేవిఅన్‌లైన్ చేశారని అరోపించారు. అప్పట్లో అర్ఓఅర్‌కేసు నడుస్తుండగా పోజిషన్ లో ఉన్నట్లు డ్యాక్యుమెంటు సృష్టించారని అరోపించారు. అప్పటి సబ్ రిజిష్టారు సునంద బలవంతముతో డ్యాక్యుమెంటు రైటరు సుమన్‌తో డ్యాక్యుమెంటురాయించి రిజిష్టరు చేశారని అరోపించారు. సుమన్ చెప్పిన విషయాలు అదారాలతో సహాఉన్నాయని మీడియాముందు చూపించారు. సవరణ డ్యాక్యుమెంటు సృష్టించి కబ్జాకు పాల్పడ్డారని అమె అరోపించారు. అర్ఓఅర్‌కేసు విచారణ తహశీలుదారుయ కార్యాలయంలో ఏర్పాటు చేసి డోర్లు మూసాఇ అప్పటాఇ సిఐ ఎలా వస్తారని అమె ప్రశ్నించారు. మా పూర్వికులు కత్తిత సెద్ద వీరారెడ్డి చిన్న వీరరెడ్డి ఈసిలో



అమ్మినట్లు ఉందా వీరికి ఎలా వచ్చిందని లింకులు కూడా లేవన్నారు. 1956లో మాపూర్వికులు కత్తి శరబారెడ్డి పేరు నడ్యాక్యుమెంటు ఉన్నాయని చూపించారు. డాక్టరుమాత్రం వెంకటేశ్వర్లు నుంచి సుబ్బారావు కొన్నారని అయన నుంచి మేము కొన్నామని చెబుతున్నారని అమె చెప్పారు. గతంలో పని చేసిన ఎయంఅర్ఓ రవికుమారు అర్ఓఅర్‌లెఓ గతంలో ఎవరికి అన్నలేదని చెబుతు సర్వే నెంబరు 1.50సెంట్లు ఎక్కువగా ఉందని చెప్పారని అరోపించారు. అప్పట్లో పర్వే చేయకుండా శిల్పా రవిచంద్రకిశోరురెడ్డి అడ్డుకున్నారని అరోపించారు. నేను చెప్పినా సర్వే చేయిస్తావా అనిక్న అప్పటికి అప్పుడు రవికుమారును ట్రాన్సు ఫర్ చేయించారని అరోపించారు. సేవా ముసుగులో డాక్టరు మదుసూదనరావు అయన బావమర్ధి నాగరాజు చేస్తున్నకబ్జాలు అన్ని ఇన్నికావు నాపై కేసులు పెట్టారు రైడీషిట్ ఓపన్ చేయించిన స్వశానములోచంపుఇ పడేసిన దిక్కుఎవరు అని ఒక అడపిల్లను అని చూడకుండా బెదిరించారని వాపోయారు. పాత అడంగల్లఓ మాపేర్లు ఉన్నాయని అన్నారు. మాపూర్వికులు అప్పట్లోమశీదుపురంలో ఉండడం వల్ల చాబోలు శిరువెల్ల సాంబవరము గ్రామాల్లో పొలాలు ఉన్నాయని అన్నారు. మాపూర్వీలకు చాబోలుగ్రామానికి చెందిన చిట్టెపు అంకమ్మ, చిట్టెనపు వెంకటరెడ్డి మా పూర్వికులకు దాన విక్రయం చేశారని చెప్పారు. డిటి రమదేవి ని నంది ప్యారడైజ్లఓ 1.50 లక్షలు పెట్టి ఇల్లు కొనుగోలు చేసిందని అరోపించారు. గతంలో న్యాయం కోసం కలెక్టరు యస్‌పి జేసి దృష్టికి తీసుకుని వెల్లినా న్యాయం జరుగు లేదని అరోపిపించారు. అప్పటి యస్‌పి రఘు వీరారెడ్డికి పిర్యాదు చేయడానికి వెల్లితే పిర్యాదు తీసుకుకోలేని అరోపించారు. దీనికి శిల్పా రవిఒ అడ్డుపడ్డారని అరోపించారు. అదే కాకుండా తోట దామోదరు పార్థసారథిలకు 55 సర్వే నంబరులో ఎక్కడి నుండి వచ్చివందని అదికారులు తెలుసుకోవాలని అరోపించారు. సేవాముసుపగులో డాక్టరు మదుసూదనరావు అయన బావమరిది బోగ్గరనపు నాగరాజు చేస్తునక్న కబ్జాలు అన్ని ఇన్నీ కావని అమె అరోపించారు.

# అనధికారిక లేఔట్ల పై చర్యలు

**- కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్(కుడా) సోమిశెట్టి వెంకటేశ్వర్లు**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**



అక్రమ లేఔట్ల పై ఉక్కుపాదం మోపుతామని కర్నూలు అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీ చైర్మన్ సోమిశెట్టి వెంకటేశ్వర్లు హెచ్చరించారు. శుక్రవారం ఆలూరు అతిథి హోటల్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ ప్రవేశపెట్టిందన్నారు. మున్సిపల్ అడ్మిని స్ట్రేషన్ శాఖ ద్వారా సమూలమైన మార్పులు తీసుకువచ్చిందన్నారు. లేఔట్ల అనుమతుల మంజూరులో పాదర్శకతతోపాటు కొన్ని నిబంధనలను సడలిస్తూ ప్రభుత్వం అనధికారిక లేఔట్లపై ఉక్కుపాదం మోపిందన్నారు. ప్రస్తుతం ఉన్న 40 అడుగుల రోడ్డు వెడల్పును 30 అడుగుల కనీస రోడ్డును ఏర్పాటు చేయాలని సూచించిందన్నారు. నీటి పారుదల శాఖ నేషనల్ హైవే పై తదితర శాఖల ద్వారా అవసరమైన నిరభ్యంతర పత్రాలను త్వరగా పొందేందుకు మార్గదర్శకాలు జారీ చేసిందన్నారు. భవన నిర్మాణ అనుమతులు మంజూరులో ప్రస్తుతం ఉన్న కఠినమైన నిబంధనలను సడలింపు అనంతరం నూతన విధానంతో భవన నిర్మాణ అనుమతులు మున్సిపల్‌శాఖ రిజిస్టర్ పొందిన ఇంజనీర్లు, ప్లానర్లు, లైసెన్స్ కలిగిన టెక్నికల్ పర్సన్ ద్వారా తక్షణమే ఆన్‌లైన్‌లో మంజూరు పొందవచ్చన్నారు. కుడా పరిధిలోని 896 గ్రామ పంచాయతీలు పరిధిలో 300 చదపు మీటర్ల విస్తీర్ణం వరకు స్థలంలో భవన నిర్మాణ అనుమతులు ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఆన్‌లైన్‌లో పొందవచ్చునన్నారు. రెండేళ్ల క్రితం నుండి ఉమ్మడి జిల్లాలో అక్రమ లేఔట్లు అధికమయ్యాయన్నారు. మంత్రాలయ నియోజకవర్గ కేంద్రంలో 115 మందికి నోటీసులు జారీ చేశామన్నారు. నోటీసులు తీసుకున్న 15 రోజుల్లోపు మిగిలిన వారందరూ అనుమతులు తీసుకోకపోతే కూల్చివేస్తామని హెచ్చరించారు. ఉమ్మడి జిల్లా వా ్యప్తంగా 278 అక్రమ లేఔట్లు గుర్తించినట్లు ఆయన తెలిపారు. ఆలూరు ప్రాంతంలో కూడా అక్రమ లేఔటు్ల ఉన్నట్లు తెలుస్తుందన్నారు. వెంటనే వారు కూడా అనుమతులు పొందాలన్నారు. లేనిపక్షంలో చర ్యలు తప్పవని ఆయన హెచ్చరించారు.

# దేవస్థానం వైధ్యశాలకు రక్తపరిక్షల పరికరములు అందజేత..!






**శ్రీశైలంప్రాజెక్టు, పిబ్రవరి07, ప్రబాతవార్త**

శ్రీశైలదేవస్థానం వైద్యశాలకు శుక్రవారంనాడు హైదరాబాద్ వాస్తవ్యులు ఇందుకూరి సిద్దార్ధరెడ్డి అనుదాత వివిధ రక్తపరిక్షలకు సంబందించిన హెమటాలజీ అన్‌లైజర్ పరికరాన్ని మరియు మూత్రపరిక్షలకు సంబందించిన యూరిన్ కెమెస్రీ ట ఆటోమేటెడ్ అన్‌లైజర్ పరికరాలను వీరు దేవస్థానం ఈఓ ఎం.శ్రీనివాసరావు సమక్షంలో అందజేసారు. ముందుగా శాస్త్రోక్తంగా ఈఓ పూజలు నిర్వహించారు. కాగా వీటి విలువ సుమారు రూ.4 లక్షల విలువ కలిగినవని దాతలు తెలిపారు. ఈ సందర్బంగా ఈఓ మాట్లాడుతూ దాతలు అధునాతన పరికరాలును అందజేయడం ద్వారా వైద్యశాలలో స్థానికులకు మరియు యాత్రికులకు మరింత మెరుగైన సేవలు అందించే వీలు కలుగుతుందన్నారు. దాతలకు ఈఓ దన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంబందాల అధికారి టి.శ్రీనివాసరావు, పర్యవేక్షకులు గంజి రవికుమార్, ఎం.శ్రీనివాసులు, దేవస్థానం వైద్యశాలలో విధులు నిర్వర్తిస్తున్న అపోలో వైధ్యులు డా.సాయికిషన్, డా.సంఘమేష్, దేవస్థానం వైద్యశాల సిబ బంది తదితరులు పాల్గోన్నారు.

# రాము భౌతికకాయానికి నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**

బనగానపల్లె మండలంలోని పాతపాడు గ్రామానికి చెందిన వైసీపీ నాయకుడు కుమ్మరి మహేష్ కుమారుడు కుమ్మరి రాము(35) అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. మృతి చెందిన విష యాన్ని తెలుసుకున్న బనగానపల్లె మాజీ ఎమ్మెలే ్య కాటసాని రామిరెడ్డి పాతపాడు గ్రామానికి చేరుకుని కుమ్మరి రాము భౌతికకా యానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. కాటసాని రామిరెడ్డి వెంట బెడదల చంద్రశేఖర్‌రెడ్డి, వై.మనోహం రెడ్డి, బెడదల నారాయణరెడ్డి, బెడదల శ్రీనివాసరెడ్డి, సాధనగిరి నాగార్జున, జోలాపురం నడిపి నరసింహులు, జనార్ధన్, పసుపల బాలరాజు, బోయ గోపాల్, భాస్కర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

# మాజీ ఎంపీపీ మృతి.. పరామర్శించిన ఎమ్మెల్యే

**మిడుతూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:**

మిడుతూరు మండల మాజీ ఎంపీపీ విద్య పోగల దివాకర్ మృతిచెందగా నియోజకవర్గ ఎమ్మెల్యే గిత్త జయ సూర్య, మండల టిడిపి కన్వీనర్ కాతా రమేష్ రెడ్డిలు ఆయనకు ఘనంగా నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. మండల వ్యవస్థ ఏర్పడ్డాక మొట్టమొదటి మిడుతూరు మండల అధ్యక్షుడిగా విద్య పోగల దివాకర్ బాధ్యతలు చేపట్టారు.



# జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచండి

**: అన్ని ప్రభుత్వ సెక్టార్ల లబ్దిదారులకు విరివిగా రుణాలు అందించండి**

**: జిల్లా అభివృద్ధిలో బ్యాంకర్లు భాగస్వాములు కావాలి : జిల్లా కలెక్టర్**

**నంద్యాల, పిబ్రవరి 7, ప్రభాతవార్తప్రతినిధి:**



జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు రుణాలు అందించడంలో బ్యాంకర్లు జిల్లా యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అన్ని బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్లను సూచించారు. శుక్రవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో బ్యాంకు మేనేజర్ల జిల్లా ఓరియంటేషన్ వర్క్ షాప్ లో జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. జాయింట్ కలెక్టర్ సి.విష్ణు చరణ్, యూనియన్ బ్యాంక్ డీజీఎం సురేంద్ర గౌడ్, ఎస్బిఐ రీజనల్ మేనేజర్ సూర్య ప్రకాష్, ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంక్ రీజనల్ మేనేజర్ వెంకటరమణ, జిల్లా కేంద్ర సహకార బ్యాంక్ డీజీఎం ఉమామహేశ్వర రెడ్డి, సీనియర్ మార్కెటింగ్ ఆఫీసర్ కిరణ్ ప్రభు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్ అన్ని బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్లు జిల్లా ఉన్నత అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ వ్యవసాయం, అనుబంధ రంగాలు, పర్యాటక రంగం, బలహీన వర్గాల కాలనీల్లో మౌలిక సదుపాయాల కల్పన తదితర ప్రాథమిక రంగాలకు అధిక ప్రాధాన్యత నిచ్చి రుణాలు విరివిగా మంజూరు చేయడంలో బ్యాంకర్లు ముఖ్య భూమిక పోషించి జిల్లా వృద్ధిరేటును గణనీయంగా పెంచేందుకు తమ వంతు కృషి చేయాలన్నారు. కోస్టల్ తరహాలో మూడు పంటలు పండించే భూములు నంద్యాల జిల్లాలో ఉన్నాయన్నారు. స్వార్ధాన్ని విడనాడి సహాయం చేయాలన్న సత్సంకల్పంతో నిర్దేశిత లక్ష్యం మేరకు అన్ని ప్రభుత్వ రంగాల యూనిట్లకు రుణాలు అందజేసి పేదరిక నిర్మూలనకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. సప్త నదుల సంగమం సంగమేశ్వరం కృష్ణానది పరివాహక ప్రాంతంలో సాగునీటి కాలువల కింద 5.97 లక్షల ఎకరాల్లో రైతులు పంటలు వేసుకుంటారని రైతులకు అవసరమైన సమయంలో జాప్యం చేయకుండా పంట రుణాల మంజూరుకు బ్యాంకర్లు ముందుకు రావాలన్నారు. గోదావరి జలాలను కూడా కృష్ణా నదికి అనుసంధానం చేసి రాయలసీమ ప్రాంతాన్ని సుభిక్షం చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారన్నారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు బ్యాంకర్లు సహకారం అందించడంతోపాటు వ్యాల్యూ ఎడిషన్, బ్రాండ్, మార్కెటింగ్ సౌకర్యం కల్పించడంలో కూడా బ్యాంకర్లు భాగస్వాములు కావాలన్నారు. ఎల్లో ఖర్జూర, ఆవకాడో, ఆయిల్ ఫామ్, సుగంధ అరటి, డ్రాగన్ ఫ్రూట్ తదితర వాణిజ్య పంటలకు జిల్లాలోని భూములు అనుకూలంగా ఉన్నాయని అలాంటి రైతులని ప్రోత్సహించాలన్నారు. తక్కువ పెట్టుబడితో అధిక లాభాలను ఇచ్చే పంటలకు, స్థిరమైన వ్యవసాయ ఉత్పత్తులకు బ్యాంకర్లు చేయూతనందించాలన్నారు. 70 వేల హెక్టార్లలో రైతులు ఒక పంట మాత్రమే వేసుకొని ఖాళీగా ఉంచుతున్నారని సంబంధిత భూములలో సాగు చేసేందుకు రుణాలు అందించాలన్నారు. జిల్లాలో ఉన్న 129 మైనర్ ఇరిగేషన్ ట్యాంకులలో కోటి చేప పిల్లలు పెంచుకునే స్థాయికి జిల్లా రావాలని ఇందుకు బ్యాంకర్లు తోడ్పాటును అందించాలన్నారు. అధిక పాలను ఇచ్చే గేదె కొనుగోలు చేసే పాడి రైతులకు రుణాలు ఇచ్చి సహకరించాలన్నారు. జిల్లాలో 48 చెంచుగూడాలలో పదివేల మంది గిరిజనులు నివాసం ఉంటున్నారని పీఎం జన్మన్ కింద 527 గృహాలు నిర్మాణం చేసి ఇచ్చేందుకు ఏజెన్సీలు ముందుకు రావాలని ఇందుకు బ్యాంకర్లు సహకరించాలన్నారు. పీఎం సూర్య గారు పథకం కింద దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులందరికీ రుణాలు ఇవ్వాలన్నారు. జిల్లాలో 21 పుణ్యక్షేత్రాలను అనుసంధానం చేస్తూ పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసేందుకు బ్యాంకర్లు తోడ్పాటు అందించాలన్నారు. జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్ మాట్లాడుతూ బ్యాంకర్లు, జిల్లా అధికారులు పరస్పర సమన్వయంతో కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. సమన్వయ లోపం ఏర్పడితే లబ్ధిదారులకు నష్టం జరగడంతో పాటు దేశవృద్ధి రేటు కూడా కుంటు పడే అవకాశం ఉందన్నారు. అనంతరం వ్యవసాయ, అనుబంధ రంగాల అధికారులు సంక్షేమ శాఖల అధికారులు ప్రభుత్వం కేటాయించిన లక్ష్యాలు, మార్గదర్శక సూత్రాలను బ్యాంకర్లకు వివరించారు.

# మహానాడు తరువాత.. నామినేటెడ్ పదవులు..!

**- ఆశలు రేపుతున్న సొసైటీ,మార్కెట్‌యార్డు కమిటీలు**

**- నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు అప్పడే మార్పు అంటూ ప్రచారం**



**ఆలూరు మండలంలో మార్కెట్‌యార్డు, సొసైటీ చైర్మన్లు, ఇతరేత నామినేటెడ్ పదవులతోపాటు ఇన్‌చార్జ్ పదవులు కూడా మహానాడు తరువాతనే ఉంటాయని ప్రకటనతో ఆశలు నీరుగారిపోతున్నాయి. ముఖ్యంగా ఆలూరు మండలంలో మార్కెట్‌యార్డు చైర్మన్‌తోపాటు వాటికి సంబంధించిన డైరెక్టర్ పోస్టులు మరియు సొసైటీ చైర్మన్ పదవులతోపాటు డైరెక్టర్ పదవులకు పలువురు టీడీపీ సీనియర్ నేతలు తమ తమ స్థాయిల్లో అధినేత సీఎం చంద్రబాబు నాయుడును కలిసినప్పడు మనస్సులో మాట వ్యక్తం చేసినట్లు జోరుగా ప్రచారం సాగుతోంది. పార్టీ కష్టకాలంలో ప్రాణాలకు తెగించి కలిసి పనిచేశామని ఇప్పుడు అధికారంలోకి వచ్చిన తరువాత తమకు గుర్తింపు ఇవ్వకుంటే ఎలా అని అధినేతకు మొరపెట్టుకున్నారు.**

**ఆలూరు రూరల్, ఫిబ్రవరి7, ప్రభాతవార్త:**

కూటమిలో భాగంగా ఇప్పటికే పలువురు జిల్లా నేతలకు కీలక పదవులు కట్టబెట్టిన మరియు ఆయా నియోజకవర్గాలకు పదవులు దక్కినా ఆలూరు నియోజకవర్గానికి మాత్రం ఎలాంటి పదవులు లేకపోవడంతో కొంత మంది సీనియర్ నాయకులు ఎన్నికల సమయంలో ఎంతో కష్టపడి పనిచేసినా ఎలాంటి పదవులు దక్కకపోవడం బాధాకరమని కొంత మంది సీనియర్ నాయకులు వాపోతున్నారు. అయితే దీనికి ప్రధాన కారణం ఆలూరు ఇన్‌చార్జ్‌ను నియమించకపోవడంతో ఎటు వెళ్లాలో తేల్చుకోలేకపోతున్నామని కొంత మంది నాయకులు ఆరోపిస్తున్నారు. కూటమిలో భాగంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో బీజేపీ, జనసేన నాయకులకు పదవులు దక్కుతాయోలేదోనని అయోమయం నెలకొంది. అయితే ఆలూరు నియోజకవర్గంలో తప్ప మిగిలిన చోట్ల నామినేటెడ్ పదవులు దక్కాయని ఇక్కడ ఉన్నటువంటి రెండు గ్రూపుల వల్ల మాకు ఎలాంటి పదవులు దక్కడంలేదని టీడీపీ నాయకులతోపాటు జనసేన, బీజేపీ నాయకులు, కార్య కర్తలు ఆందోళన చెందుతున్నారు. మహానాడు అయిపోయిన తరువాతన్న అప్పటికైనా ఆలూరు నియోజకవర్గానికి ప్రాధాన్యత ఇస్తారా లేదా నామినేటెడ్ పదవులు కష్టపడిన వారికే కట్టబెడతారో లేదోనని టీడీపీ సీనియర్ నాయకులతోపాటు యువకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# ప్రభుత్వ సర్వేలు చేయడంలో నిర్లక్ష్యం వీడండి

**: సచివాలయ ఉద్యోగులకు ఎంపీడీవో ఆదేశం**



**చిప్పగిరి, జనవరి, 07, ప్రభాతవా్త.:** ప్రభుత్వ సర్వేలు చేయడం లో సచివాలయ సిబ్బంది నిర్లక్ష్యం వీడి విధులు నిర్వహించాలని ఎంపీడీవో అల్లా బకాష్ సూచించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాల యంలోని సమావేశ భవనంలో అన్ని పంచాయతీల సచివాలయ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ విధి నిర్వహణలో సచివాలయ ఉద్యోగులు సర్వేలు చేయడంలో, కొంత వెనుక బడి ఉన్నారు కావున త్వరగా పూర్తి చేయాలి. బయోమెట్రిక్ అటెండన్స్ తప్పని సరిగా నిరద్దెశించిన సమయం లోపల మార్క్ చేయాలి మండలం ఆస్పిరేషన్ బ్లాక్ కింద ఉంది కావున గ్రామాలు క్లీన్ గా ఉండడానికి ప్రజలు ప్రజలు వ్యక్తి గతమరుగు దొడ్లు మరియు వ్యక్తిగత సోక్పిట్స్ మరియు పంచాయితి కమ్యూనిటీ సోక్ పిట్స్ వాడు లాగా పంచాయతీ కార్యదర్సు లు చర్యలు తీస్కుకోవాలి. అన్నారు. ఎస్ డబ్ల్యూ పిసి ఈ నెల 15 వ తారీకు లోపు అన్ని గ్రామ పంచాయతీ లలోవర్కింగ్ కండిషన్ లో కి పంచాయతీ కార్యదర్శి లు తీసుకు రావాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓబిఆర్డి బాలన్న, హౌసింగ్ ఏఈ భవ్య, పంచాయతీ కార్యదర్శులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# యాదవుల ఆత్మీయ సమ్మేళనం

**కర్నూల్ హాస్పిటల్ ఫిబ్రవరి 7 ప్రభాతవార్త :**



కర్నూలు జిల్లా యాదవ ఆత్మీయ సమావేశము ఈ ఆదివారము 9వ తేదీన జిల్లా పరిషత్ మీటింగ్ హాలు నందు ఉదయం 10 గంటలకు కర్నూలు నగర టిడిపి అధ్యక్షులు నాగరాజు యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించబడును.. ఈ కార్యక్రమానికి జిల్లా వ్యాప్తంగా యాదవ పెద్దలు, యాదవ బంధువులు సోదర సోదరీమణులు భారీ సంఖ్యలో తరలివచ్చి ఈ సమావేశాన్ని దిగ్విజయం చేయవలసినదిగా కోరుచున్నాము. ఒక ప్రకటనలో నాగరాజు యాదవ్ తెలుగుదేశం పార్టీ నగర అధ్యక్షులు కోరారు

# మందులు బయటికి రాయకూడదు

**: డి సి హెచ్ ఎస్ డాక్టర్ జఫ్రుల్ల**



**మిడుతూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త:** మండల కేంద్రమైన మిడుతూరు లోని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రాన్ని నంద్యాల జిల్లా కోఆర్డినేటర్ ఆఫ్ హెల్త్ సర్వీసెస్ డాక్టర్ జఫ్రుల్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన హాస్పిటల్ లో ప్రవేశించి రికార్డులను పరిశీలించి అనంతరం పేషంట్ల వద్దకు వెళ్లి వైద్యులు, వైద్య సిబ్బంది ఎలా చూస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పేషంట్లకు ధైర్యం చెబుతూ,వైద్యులు, సిబ్బంది సర్వీస్ చేయాలని ముఖ్యంగా మందులు బయటికి రా ఇవ్వకూడదని మన ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించాలని సూచించారు. ఏమైనా సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని వెంటనే పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని అన్నారు. అనంతరం ఆసుపత్రి అంతా కలియతిరిగి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు తిరుపతి, భరత్ కుమార్, శారద, వీణ, వైద్య సిబ్బంది సత్యనారాయణ, మాదన్న, శ్రీజ, మూర్తుజావలి, సూర్యం, రామ తులసి, ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్లు ఉచ్చులో పడొద్దు : డిఎస్పీ రామాంజీ నాయక్

**: ఆత్మహత్యలు సమస్య పరిష్కారానికి మార్గంకాదు కురుకుంద గ్రామ సభలో డిఎస్పీ రామంజి నాయక్**



**ఆత్మకూరు, 07 ఫిబ్రవరి , ప్రభాత వార్త :**

గ్రామీణ ప్రాంత ప్రజలు సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఆత్మకూరు డిఎస్పీ రామాంజీ నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం ఆత్మకూరు మండలం కురుకుంద గ్రామంలో అర్బన్ సిఐ రాము ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా డిఎస్పీ రామాంజీ నాయక్ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ అధిరాజ్ సింగ్ రాణా ఆదేశాల మేరకు ఆత్మకూరు పోలీస్ సబ్ డివిజన్ పరిధిలో అన్ని గ్రామాల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రోడ్ యాక్సిడెంట్ గురించి హెల్మెట్ ప్రతి ఒక్కరు తప్పనిసరిగా ధరించి వాహనం నడపవలెనని, ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనములు నడపకూడదన్నారు. సైబర్ క్రైమ్స్ గురించి బ్యాంకు నందు జరిగే మోసాలు గురించి, ఆన్లైన్ మోసాలు గురించి తెలియని వ్యక్తులకు వీగిశ నెంబర్స్ అడిగితే ఇవ్వకూడదని డిఎస్పీ అన్నారు. అలాగే మహిళలపై జరిగే నేరాలు, బాల్య వివాహాలు గురించి మాట్లాడుతూ.. అలాంటి వాటికొలికి వెళ్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వీటికి దూరంగా ఉండాలి గ్రామస్థులకు డిఎస్పి సూచించారు. గ్రామంలో అనుమానితులు సంచరిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, దొంగతనాలు, చైన్ స్నాచింగ్లు వంటివి జరగకుండా జాగ్రత్తగా ఉండవలెనని సూచించారు. రైతులు పంట పొలాలకు మందులు కొట్టేటప్పుడు తప్పనిసరిగా నోటికి గుడ్డ కట్టుకోవాలని లేదా




మాస్క్ వేసుకోవాలని తెలియజేయడం జరిగింది. లేనట్లయితే ఆ మందు పిచికారి చేసేటప్పుడు గాలి పీల్చి అస్వస్థకు గురవుతారని తెలియజేశారు. చాలామంది కొన్ని కుటుంబ కలహాలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ప్రతి సమస్యకు ఒక పరిష్కారం ఉంటుందని కనుక ఎట్టి పరిస్థితుల్లో ఆత్మహత్యలు చేసుకోకూడదని డిఎస్పీ రామంజీ నాయక్ తెలిపారు. గ్రామస్థులకు ఏదైనా సమస్యలు ఉన్నట్లయితే ఆత్మకూరు పోలీస్ స్టేషన్ కు గాని లేదా డిఎస్పి ఆఫీసుకు గానీ రావాలని సూచించారు.